
పితృ తర్పణ విధి



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

...11.

Kiron Type Institute

పితృ తర్పణ విధి

(తండ్రి మృతుడైన వారలు మాత్రమే పితృతర్పణము చేయవలయును. ఇతరులు చేయకూడదు - తండ్రి జీవించియుండి ఒకవేళ తల్లి మరణించినచో, కుమారుడు శ్రాద్ధమును పెట్టవలెను. కాని తిల తర్పణము చేయకూడదు. అనగా తర్పణము చేయు అధికారము తండ్రికేగాని, (తండ్రి జీవించియున్న) సుతునకు ఉండదనుమాట గమనార్హము)

మొదట:

01. పితృవర్గము - తండ్రి, తాత, ముత్తాత.
02. మాతృవర్గము - తల్లి, తండ్రి తల్లి (నాయనమ్మ), తాత తల్లి (తాతమ్మ)
03. సవతి తల్లి
04. మాతామహాది త్రయము (తల్లియొక్క తండ్రి, తాత, ముత్తాత)
    మాతామహ్యాది త్రయము (తల్లియొక్క తల్లి అనగా అమ్మమ్మ, తల్లియొక్క నాయనమ్మ, తాతమ్మ)
05. ఆత్మ పత్ని (తన భార్య)
06. కుమారుడు
07. సోదరుడు
08. పెద తండ్రి పిన తండ్రులు (వారి భార్యలు)
09. మేనమామ (అతని భార్య)
10. కూతురు
11. తోబుట్టువు (అక్క లేక చెల్లెలు)

12. మనుమడు (కూతురు కొడుకు)

13. మేనల్లుడు

14. మేనత్త

15. పినతల్లి, పెద తల్లులు

16. అల్లుడు

17. తోబుట్టు భర్త – బావ (అక్క లేక చెల్లెలు భర్త)

18. కోడలు

19. మామ (భార్య తండ్రి మరియు తల్లి అనగా అత్త)

20. భార్య తోబుట్టువు – బావమరుదులు

21. స్వామి – ఆచార్యుడు (మోక్షగురువు)

22. గురువు – పితరం (బ్రహ్మోపదేశ గురువు అనగా – తండ్రి)

23. (కర్తను) కోరినవారు, ఆప్తులు, జ్ఞాతులు

వీరందరికిని తర్పణము విడువవలయును.

పితృ తర్పణ విధి

01. పితృ తర్పణము చేయునప్పుడు దక్షిణ దిశవైపు ముఖము చేసి కూర్చుండవలెను. 02. యజ్ఞోపవీతమును అపసవ్యము (ప్రాచీనావీతి)గా ధరించవలెను. (అనగా యజ్ఞోపవీతము నుండి కుడిచేతిని బయటకు తీసి కంఠమునకు మాలగా నుంచి ఎడమచేతికి ధరించవలెను దీనినే ప్రాచీనావీతి లేదా అపసవ్యము అని అందురు) 03. ఎడమ కాలు మడచి మోకాలును నేలపై ఆనించి కూర్చొనవలెను. 04. నల్లని

నువ్వులతో పితృతర్పణము చేయాలి (నిత్య తర్పణమునందు తిలలు అవసరము లేదు) 05. మూడు దర్భలతో చేసిన రెండు పవిత్రములు ధరించాలి. కనీసం ఒకటి యైనను ధరించవలెను. (పవిత్రము సిద్ధము చేయలేనిచో మూడు దర్భలను మధ్యకు మడిచి మూల-అగ్రభాగమును కుడిచేతి తర్జనీ - అంగుష్ఠముల మధ్యకు మడిచి మూల-అగ్రభాగమును కుడిచేతి తర్జనీ - అంగుష్ఠముల మధ్యన అనగా బొటన వ్రేలి-చూపుడువ్రేలి సందులో నుంచి నొక్కిపట్టి ఉంచాలి). 06. పితృతీర్థము ద్వారా అనగా అంగుష్ఠ-తర్జనీల మధ్యభాగమునుండి జలమును విడువవలెను. 07. ఒక్కక్కరికి మూడేసి మార్లు తర్పణము విడువవలెను.

ఆచమనమ్

ఓం కేశవాయ స్వాహా (అని మూడుమార్లు ఆచమించవలెను)
ఓం నారాయణాయ స్వాహా ”
ఓం మాధవాయ స్వాహా ”
ఓం గోవిందాయ నమః (అరచేతులు రెంటిని కడుగు కొనవలెను)
ఓం విష్ణవే నమః ”
ఓం మధుసూదనాయ నమః (అని బొటనవ్రేలితో పై పెదవిని, తర్వాత
ఓం త్రివిక్రమాయ నమః క్రింది పెదవిని తుడుచుకొనవలెను)
ఓం వామనాయ నమః (అని శిరమున రెండు మార్లు నీళ్ళు చల్లుకొనవలెను)
ఓం శ్రీధరాయ నమః ”
ఓం హృషికేశాయ నమః (అని ఎడమచేతిపై నీరు చల్లుకొనవలెను)
ఓం పద్మనాభాయ నమః (అని పాదముల మీద నీరు చల్లుకొనవలెను)

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఓం దామోదరాయ నమః (అని శిరస్సుపై నీళ్ళు చల్లుకొనవలెను)

ఓం సంకర్షణాయ నమః (అని చేతివ్రేళ్ళను గిన్నెవలె చేసి వ్రేళ్ళ మూలములతో గడ్డమును స్పృశించవలెను)

ఓం వాసుదేవాయ నమః (అని బొటన,చూపుడు వ్రేళ్ళతో

ఓం ప్రద్యుమ్నాయ నమః ముక్కు రంధ్రములను తాకవలెను)

ఓం అనిరుద్ధాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో

ఓం పురుషోత్తమాయ నమః నేత్రములను తాకవలెను)

ఓం అదోక్షజాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో

ఓం నారసింహాయ నమః చెవులను తాకవలెను)

ఓం అచ్యుతాయ నమః (అని బొటన, చిటికిని వ్రేళ్లతో నాభిని తాకవలెను)

ఓం జనార్ధనాయ నమః (అని అరచేతితో వక్షఃస్థలమును తాకవలెను)

ఓం ఉపేంద్రాయ నమః (అని వ్రేళ్ళకొనలతో శిరమును తాకవలెను)

ఓం హరయే నమః (అని ముకుళిత హస్తముతో కుడి, ఎడమ

ఓం శ్రీకృష్ణాయ నమః బాహుమూలము (భుజము) లను తాకవలెను)

ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మనే నమః

(ఈ విధముగా ఆచమనము చేసిన యెడల శ్రీమన్నారాయణునితో సమానుడగును)

ఆసన మంత్రస్య:

(ఈ క్రింది మంత్రమును పఠించి ఆసనము క్రింద భూమిని స్పృజించ వలెను)

ఓం పృధివ్యాః (పృథ్వీతిమంత్రస్య) మేరుపృష్ఠ ఋషిః।
కూర్మోదేవతా। సుతలం చందః ఆసనే వినియోగః
ఓం కూర్మాసనాయ నమః - ఓం అనన్తాసనాయ నమః

భూతోచ్చాటనమ్: (ఈ క్రింది మంత్రమును పఠించుచు భూతములను వెడలగొట్టుచున్నట్లు భావింపవలెను)

శ్లో॥ ఆపసర్పంతు యే భూతా యే భూతా భూమి సంస్థితాః
యే భూతా విఘ్నకర్తారః తే నశ్యంతు శివాజ్ఞయా॥

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యఏ తే భూమిభారకాః।
ఏతేషామ్ అవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

ప్రాణాయామము:

ఓం ప్రణవస్యపరబ్రహ్మఋషిః పరమాత్మాదేవతా దేవీగాయత్రీ చంధః ప్రాణాయామే వినియోగః।

ఓంభూ - ఓం భువః - ఓంసువః - ఓం మహః - ఓంజనః - ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ - ఓమాపో జ్యోతీ రసో ఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।

దేశకాలౌ సంకీర్త్య ॥ (సంకల్పమ్)

శ్రీ గోవిన్ద! గోవిన్ద! గోవిన్ద! మమ ఉపాత్త, సమస్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర పీత్యర్థం శుభాభ్యుదయార్థం శుభే శోభనే మంగళే ముహూర్తే శ్రీ శివశివశంభోరాజ్ఞయా ప్రవర్తమానస్య, శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే,

వైవస్వతమన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాణ్య ప్రదేశే కృష్ణా గోదావరీ ర్మధ్యదేశే స్వగృహే, / శోభనగృహే సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర చరణ సన్నిథౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన (జరుగుచున్న సంవత్సరం, ఆయనము, ఋతువు, నెల, పక్షము, తిథి, వారము చెప్పవలెను.)......... నామ సంవత్సరే, ...యనే ....ఋతౌ, ...మాసే ....పక్షే .... తిథౌ .... వాసరే శుభ నక్షత్రే శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ, యజమానస్య శ్రీమాన్............ గోత్రః .... శర్మాభిధేయోహం శ్రీమతః ....గోత్రస్య .... శర్మాబిధేయస్య మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, (ప్రాచీనావీతి) శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం। అస్మత్ పితౄనుద్దిశ్య। అస్మత్ పితౄణాం పుణ్యలోకావాప్త్యర్థం అస్మత్ పితృతర్పణం కరిష్యే ॥

(ఎడమ చేత ఉద్ధరిణితో పాత్రలోని నీటిని తీసుకుని కుడిచేతిలో పోసుకుని దేవతీర్థము ద్వారా పళ్లెములో వదలవలెను)

Kiron Type Institute

(చేతులు జోడించి దిగువ మంత్రమును చదువుచు ముందుగా పితృదేవతలను ఆహ్వానించవలెను)

ఓం ఉశంతస్త్వా హవామహఉశంత స్సమిధీమహి ।
ఉశన్నుశ త ఆ వహ పితౄన్ హవిషే అత్తవే ॥

(పై వేదమంత్రమును శుద్ధముగా పఠింపలేని వారలు దిగువ పేర్కొనబడిన వాక్యమును పఠించి పితృదేవతలను ఆహ్వానింపవలెను)

లేదా

ఓం ఆగచ్ఛంతు మే పితర ఇమం గృహ్ణంతు జలాంజలిమ్॥

పిత్రాది తర్పణమ్

([1]తైత్తరీయు (యజుర్వేదీయు)లు ముందుగా గోత్రం చేర్చి తర్వాత పేరు (గోత్రం-శర్మణం) అని చెప్పాలి. ఇక ఋగ్వేదీయులు ముందుగా పేరు తర్వాత గోత్రమును చేర్చి అనగా - (...శర్మాణం ... గోత్రం) అని మార్చుకొని చెప్పుకొనవలెను।

[2]వసురుద్రాదిత్య రూపములు నిత్య తర్పణమునందు చెప్పుట అవసరము లేదు అని కొందరు, విశేష విధులలో మాత్రమే చెప్పవలయునని మరికొందరి మతము. కావున తమ సంప్రదాయమును అనుసరించుట ఉత్తమము.)

01. అస్మ(తండ్రి) త్పితరం[1] ... శర్మాణం ... గోత్రం
వసురూపం[2] స్వధానమ స్తర్పయామి (ఏవంత్రిః)

02. అస్మత్ (తండ్రి తండ్రి - తాత) పితామహం ...శర్మాణాం
... గోత్రం రుద్రరూపం స్వధానమ స్తర్పయామి।

03. అస్మత్ (తండ్రి తాత - ముత్తాత) ప్రపితామహం ... శర్మాణం
... గోత్రం ఆదిత్యరూపం స్వధానమ స్తర్పయామి.

04. అస్మత్ (తల్లి) మాతరం ... దాయిాం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

05. అస్మత్ (తండ్రి తల్లి – నాయనమ్మ) పితామహీం ... దాయిాం ... గోత్రం రుద్రరూపాం స్వధానమ స్తర్పయామి.

06. అస్మత్ (తాత తల్లి – తాతమ్మ) ప్రపితామహీం ... దాయిాం ... గోత్రం ఆదిత్యరూపాం స్వధానమ స్తర్పయామి.

07. అస్మత్ (సవతి తల్లి) సాపత్నీమాతరం ... దాయిాం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

08. అస్మత్ (తల్లి తండ్రి) మాతామహం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

09. అస్మత్ (తల్లి తండ్రి తండ్రి – తాత) మాతుః పితామహం ... శర్మాణం ... గోత్రం రుద్రరూపం స్వధానమ స్తర్పయామి.

10. అస్మత్ (తల్లి తాత – ముత్తాత) మాతుః ప్రపితామహం ... శర్మాణం ... గోత్రం ఆదిత్యరూపం స్వధానమ స్తర్పయామి.

11. అస్మత్ (తల్లి తల్లి – అమ్మమ్మ) మాతామహీం ... దాయిాం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

12. అస్మత్ (తల్లి నాయనమ్మ – తాతమ్మ) మాతుః పితామహీం ... దాయిాం... గోత్రం రుద్రరూపాం స్వధానమ స్తర్మయామి.

13. అస్మత్ (తల్లి యొక్క తాతమ్మ) మాతుః ప్రపితామహీం ... దాయీం ... గోత్రం ఆదిత్యరూపాం స్వధానమ స్తర్పయామి.

ఆత్మపత్న్యాది (కారుణ్య) తర్పణమ్

01. అస్మత్ (తన భార్య) ఆత్మపత్నీం ... దాయీం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

02. అస్మత్ (కుమారుడు) సుతం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

03. అస్మత్ (సోదరుడు) భ్రాతరం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

04. అస్మత్ (పెదతండ్రి, పినతండ్రులు) (జ్యేష్ఠ / కనిష్ఠ) పితృవ్యం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

04అ. అస్మత్ (పెదతండ్రి, పినతండ్రులు భార్యలు) (జ్యేష్ఠ / కనిష్ఠ) ... సపత్నికశ్య ... దాయీం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

04ఆ. అస్మత్ (పెదతండ్రి, పినతండ్రులు కుమారులు) (జ్యేష్ఠ/కనిష్ఠ) ... సపుత్రకశ్య ... దాయీం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

05. అస్మత్ (మేనమామ) మాతులం ... శర్మాణం ... గోత్రం
వసురూపం స్వధానమ స్తర్పయామి.

05అ. అస్మత్ (మేనమామ భార్య) ... (మాతులం) ... దాయిాం
... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

06. అస్మత్ (కూతురు) దుహితరం ... దాయిాం ... గోత్రం
వసురూపాం స్వధానమ స్తర్పయామి.

07. అస్మత్ (తోబుట్టువు – అక్క లేక చెల్లెలు) భగినీం ... దాయిాం
... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

08. అస్మత్ (మనుమడు – కూతురు కొడుకు) దౌహిత్రం ...
శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

09. అస్మత్ (మేనల్లుడు) భాగినేయకం ... శర్మానం ... గోత్రం
వసురూపం స్వధానమ స్తర్పయామి.

10. అస్మత్ (మేనత్త) పితృష్వసారం (పితృభగినీం) ... దాయిాం
... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

11. అస్మత్ (పినతల్లులు, పెదతల్లులు) మాతృష్వసారం
(మాతృభగినీం) ... దాయిాం ... గోత్రం వసురూపాం
స్వధానమ స్తర్పయామి.

12. అస్మత్ (అల్లుడు) జామాతరం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

13. అస్మత్ (తోబుట్టు భర్త - బావ (అక్క లేక చెల్లెలు భర్త) భావుకం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

14. అస్మత్ (కోడలు) స్నుషాం ... దాయిాం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

15. అస్మత్ (మామ - భార్య తండ్రి) శ్వశురం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

15అ. అస్మత్ (అత్త - భార్య తల్లి)శ్వశ్రూం ... దాయిాం ... గోత్రం వసురూపాం స్వధానమ స్తర్పయామి.

16. అస్మత్ (భార్య తోబుట్టువు - బావమరుదులు) స్యాలకం ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

17. అస్మత్ స్వామినం (ఆచార్యం) ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

18. అస్మత్ గురుం (పితరం) ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

19. అస్మత్ రిక్థినం (అర్థినం) ... శర్మాణం ... గోత్రం వసురూపం స్వధానమ స్తర్పయామి.

అనంతరము సవ్యము జేసికొని పూర్వాభిముఖముగా కూర్చొనవలెను.

దర్భలను చక్కగా చేసి వాని అగ్రభాగములను తూర్పునకు ఉంచవలెను. తదుపరి దిగువ శ్లోకమలను పఠించుచు దేవతీర్థము ద్వారా జలము విడువవలెను.

దేవా సురాస్తథా యక్షా నాగా గంధర్వ రాక్షసాః।
పిశాచా గుహ్యకాః సిద్ధాః కూష్మాండాస్తరవః ఖగాః॥
జలే చరా భూ నిలయా వాయ్వాధారాశ్చ జంతవః।
తృప్తిమేతే ప్రయాన్ త్వాశు మద్దత్తేనాంబునాఽఖిలాః॥

(అని ఉదకము విడువవలెను)

తదుపరి మరల అపసవ్యమొనర్చుకొని దక్షిణాభిముఖముగా కూర్చోనవలెను. దర్భలను మధ్యకు మడచి మూల అగ్రభాగమును దక్షినమువైపు ఉంచవలెను. తర్వాత దిగువ శ్లోకములను పఠించుచు పితృతీర్థము ద్వార జలమును విడువవలెను.

నరకేషు సమస్తేషు యాతనాసు చ యే స్థితాః।
తేషామాప్యాయనాయైతద్దీయతే సలిలం మయా॥
యేఽబాంధవా బాంధవాశ్చ యేఽన్య జన్మని బాంధవాః।
తే తృప్తి మఖిలా యాంతు యశ్చాస్మత్తోఽభివాంఛతి॥
యే మే కులే లుప్తపిండాః పుత్రదార వివర్జితాః।
తేషాం హి దత్తమక్షయ్యమ్ ఇదమస్తు తిలోదకమ్॥
అబ్రహ్మస్తంబ పర్యంతం దేవర్షి పితృమానవాః।
తృప్యంతు పితరః సర్వే మాతృమాతామహాదయః॥
అతీత కుల కోటీనాం సప్తద్వీప నివాసినామ్।
అబ్రహ్మ భువనాల్లోకాదిదమస్తు తిలోదకమ్॥

(అని మూడు మార్లు జలమును విడువవలెను)

వస్త్ర నిష్పీడనము

ఈ విధముగా పితృతర్పణము ముగించిన పిమ్మట పై ఉత్తరీయము (కండువ)ను నాలుగు మడతలు చేసి దానిపై తిలలు, జలమును వదిలి, లేక ఉపవీతము (బ్రహ్మముళ్ళను)ను నీటిలో ముంచి ఈ క్రింది మంత్రమును చదివి ఎడమ ప్రక్కన భూమిపై పిండవలెను.

యే కే చాఽస్మత్కులే జాతా అపుత్రా గోత్రిణో మృతాః।
తే గృహ్ణంతు మయా దత్తం వస్త్రనిష్పీడనోదకమ్॥

సూర్యునకు అర్ఘ్య ప్రదానము

అనంతరము పాత్రలను మట్టితో మరియు జలముతో శుభ్రపరచాలి. పవిత్రముల ముళ్ళు విడదీసి, మిగిలిన దర్భలను కలిపి వట్టి నేలపై విసర్జించాలి. యజ్ఞోపవీతమును సవ్యముగా ధరించి, ఆచమనము, ప్రాణాయామము చేయవలెను.

ఆచమనమ్

ఓం కేశవాయ స్వాహా (అని మూడుమార్లు ఆచమించవలెను)
ఓం నారాయణాయ స్వాహా ”
ఓం మాధవాయ స్వాహా ”
ఓం గోవిందాయ నమః (అరచేతులు రెంటిని కడుగు కొనవలెను)
ఓం విష్ణవే నమః ”
ఓం మధుసూదనాయ నమః (అని బొటనవ్రేలితో పై పెదవిని, తర్వాత
ఓం త్రివిక్రమాయ నమః క్రింది పెదవిని తుడుచుకొనవలెను)
ఓం వామనాయ నమః (అని శిరమున రెండు మార్లు నీళ్ళు చల్లుకొనవలెను)
ఓం శ్రీధరాయ నమః ”

ఓం హృషికేశాయ నమః (అని ఎడమచేతిపై నీరు చల్లుకొనవలెను)

ఓం పద్మనాభాయ నమః (అని పాదముల మీద నీరు చల్లుకొనవలెను)

ఓం దామోదరాయ నమః (అని శిరస్సుపై నీళ్ళు చల్లుకొనవలెను)

ఓం సంకర్షణాయ నమః (అని చేతివ్రేళ్ళను గిన్నెవలె చేసి వ్రేళ్ళ మూలములతో గడ్డమును స్పృశించవలెను)

ఓం వాసుదేవాయ నమః (అని బొటన,చూపుడు వ్రేళ్ళతో

ఓం ప్రద్యుమ్నాయ నమః ముక్కు రంధ్రములను తాకవలెను)

ఓం అనిరుద్ధాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో

ఓం పురుషోత్తమాయ నమః నేత్రములను తాకవలెను)

ఓం అదోక్షజాయ నమః (అని బొటన, ఉంగరపు వ్రేళ్లతో

ఓం నారసింహాయ నమః చెవులను తాకవలెను)

ఓం అచ్యుతాయ నమః (అని బొటన, చిటికిని వ్రేళ్లతో నాభిని తాకవలెను)

ఓం జనార్ధనాయ నమః (అని అరచేతితో వక్షఃస్థలమును తాకవలెను)

ఓం ఉపేంద్రాయ నమః (అని వ్రేళ్ళకొనలతో శిరమును తాకవలెను)

ఓం హరయే నమః (అని ముకుళిత హస్తముతో కుడి, ఎడమ

ఓం శ్రీకృష్ణాయ నమః బాహుమూలము (భుజము) లను తాకవలెను)

ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మనే నమః

ప్రాణాయామము:

ఓం ప్రణవస్యపరబ్రహ్మఋషిః పరమాత్మాదేవతా
దేవీగాయత్రీ చంధః ప్రాణాయామే వినియోగః ।

ఓంభూ - ఓం భువః - ఓంసువః - ఓం మహః -

ఓంజనః - ఓం సత్యం - ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ - ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।

పూలు, అక్షతలు చందనముతో నీరు తీసుకొని దిగువ మంత్రముతో కర్మసాక్షియగు సూర్యభగవానునకు అర్ఘ్యము ఈయవలెను.

నమో వివస్వతే బ్రహ్మన్! భాస్వతే విష్ణుతేజసే।
జగత్సవిత్రే శుచయే సవిత్రే కర్మదాయినే॥

(ఇద మర్ఘ్యం సమర్పయామి)

సూర్యార్ఘ్యమును వదలి ఆత్మ ప్రదక్షిణము చేయాలి. ఒక్కొక్క దిక్కునకు గల - అన్ని దిక్కుల మరియు విదిక్కుల యందుగల అధిష్ఠాన దేవతలకు వందనము చేయవలయును.

01. ఓం ప్రాచ్యై నమః - ఓం ఇంద్రాయ నమః
02. ఓం ఆగ్నేయ్యై నమః - ఓం అగ్నయే నమః
03. ఓం దక్షిణాయై నమః - ఓం యమాయ నమః
04. ఓం నిర్రృత్యై నమః - ఓం నిర్రృతయే నమః
05. ఓం ప్రతీచ్యై నమః - ఓం వరుణాయ నమః
06. ఓం వాయవ్యై నమః - ఓం వాయవే నమః
07. ఓం ఉదీచ్యై నమః - ఓం కుబేరాయ నమః
08. ఓం ఈశాన్యై నమః - ఓం ఈశానాయ నమః
09. ఓం ఊర్ధ్వాయై నమః - ఓం బ్రహ్మణే నమః
10. ఓం అధరాయై నమః - ఓం అనంతాయ నమః

చివరగా చేతులు జోడించి భగవానుని స్మరిస్తూ దిగువ శ్లోకములు పఠించవలెను.

ప్రమాదాత్ కుర్వతాం కర్మ ప్రచ్యవేతాధ్వరేషు యత్।
స్మరణాదేవ తద్విష్ణోః సంపూర్ణం స్యాదితి శ్రుతిః॥

యస్య స్మృత్యా చ నా మోక్త్యా తపో యజ్ఞ క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్॥

యత్పాదపద్మ స్మరణాత్ యస్య నామ జపాదపి।
న్యూనం కర్మ భవేత్ పూర్ణం తం వందే పరమేశ్వరమ్॥

అనేన యథాశక్తి కృతేన అస్మత్ పితృతర్పణాఖ్యేన కర్మణా భగవాన్
పితృస్వరూపీ జనార్ధన వాసుదేవః ప్రీయతామ్।
ఓం తత్సత్ సర్వం శ్రీపరబ్రహ్మార్పణమస్తు

(అని జలమును విడువవలెను)

ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః॥
॥ ఇతి పితృతర్పణవిధి సమాప్తః ॥ ॥హరిః ఓం తత్సత్ ॥

– – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. --- 994 994 1430 OR 944 044 9650)

Kiron Type Institute